# ఈవిఎంలను పరిశీలించి తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు

## సిసి కెమెరాల్లో తనిఖీ చేస్తున్న కలెక్టరు



**నంద్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ఎన్నికల కాలం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాకు వచ్చిన ఈవిఎంలను నంద్యాల్లోని టెక్కె వ్యవసాయ మార్కెట్ నందు భద్రపరిచారు. వాటిని బుధవారం జిల్లా కలెక్టరు అకస్మికంగా తనిఖీలు చేశారు. వ్యవసాయ మార్కెట్ గోడౌన్‌లలో భద్రపరిచిన ఈవిఎంలను సిసి కెమెరాల ద్వారా పరిశీలించారు. ఎన్నికల కోసం ముందుగానే ఈవిఎంలను స్ట్రాంగ్‌రూంలో భద్రంగా దాచిపెట్టారు. గోడౌన్ చుట్టు సిసి కెమెరాలతో పాటు పటిష్ట భద్రత కలిగిన పోలీస్ సిబ్బందిని నియమించారు. ఎక్కడ ఏమాత్రం చిన్న అపస్మృతిదొర్లినా కఠిన చర్యలు తీసుకునేవిధంగా పోలీసులకు అదేశాలు జారీచేశారు. గోడౌన్‌లలో ఎక్కడైనా ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పోలీసులు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఈవిఎంలను పకడ్బందిగా కాపాడాల్సిన అవసరం ఉందని ఇంచార్జీలు కఠినంగా వ్యవహారించాలని సూచించారు.

## నకిలీ కౌలు రైతుల పేరుతో..

# భరోసా నిధులు మాయం



- రైతు ఒప్పందపు పత్రం లేకుండానే మంజూరు
- మూడేళ్లుగా ప్రభుత్వ సొమ్ము స్వాహా
- బండారం పొక్కడంతో సొమ్మును వాలెంటీర్ ఖాతాకు జమ
- విచారణ చేపట్టాలని కోడుమూరు తాహాశీల్దార్‌కు రైతుల వినతి

**కోడుమూరు,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** రైతుల ఒప్పందం లేకుండానే రైతు భరోసా నిధులు మాయం చేసిన సంఘటన కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో చొటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రతి ఏటా రైతు భరోసా నిధులను చిన్న సన్న కారు రైతులతో పాటు కౌలు రైతులకు భరోసా నిధులను కోట్లాది రూపాయలను విడుదల చేస్తున్న విషయం తెలసిందే. ప్రభుత్వ ఆశయం మంచిదే అయిన అధికారుల చేతివాటం మూలంగా లక్ష్యం నీరుగారి పోతుందనేది చెప్పక తప్పదు. అయితే ప్యాలకుర్తి గ్రామంలో 2023-2024 సంవత్సరానికి 108 మందికి కౌలు రైతులకు భరోసా నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ జాబితాలో కొంత మంది కౌలు రైతులు కాకుండానే భోగస్ కౌలు రైతులకు భరోసా నిధులను పక్కదారి పట్టించారని గ్రామానికి చెందిన రైతులు అధికారులు చేసిన మోసాలను బహిర్గతం చేశారు. గ్రామంలో లేకున్నా వారిని కౌలు రైతులుగా సృష్టించి వారి పేర్ల మీద భరోసా నిధులను మాయం చేసిన విషయం గ్రామంలో సంచలనం రేకితిస్తోంది. ఇందులో భాగాంగానే గ్రామానికి చెందిన వెంగోటి రంగన్నకు 694-4 సర్వే నెంబర్‌లో ఒక ఎకరా 52 సెంట్ల పొలం ఉన్న రంగన్న ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు ఈ గ్రామంలో లేని పద్మశాలి మద్దిలేటి అనే వ్యక్తి పేరు మీద ప్రభుత్వ ఉద్యోగి అయిన రంగన్న పొలం సర్వే నెంబర్ మీద రైతు ఒప్పందం పత్రం లేకుండానే కౌలు రైతు కింద నమోదు చేసి భరోసా నిధులను మంజూరు చేయించారు. ఈ మోసం బయటపడడంతో ప్రభుత్వ ఉద్యోగి రంగన్న సోదరుడు వెంగోటి ఎంగన్నతో పాటు ప్యాలకుర్తి గ్రామ మాజీ సర్పంచు గొల్ల రంగన్న,గ్రామానికి చెందిన రైతులు సుంకరి కేశాలు,జుట్ల సర్వేసర్లు అనే రైతులు బుధవారం వెంగోటి రంగన్న పొలం పేరు మీద ఉన్న భూమి ఎవరికీ కౌలుకి ఇవ్వలేదని, మా పొలం సర్వే నెంబర్‌పై పద్మశాలి మద్దిలేటి అనే వ్యక్తికి భరోసా నిధులను మంజూరు చేశారన్న విషయంపై కోడుమూరు తాహాశీల్దార్ జయ్యన్నకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ప్రభుత్వం కౌలురైతులకు అందించే భరోసా నిధులు పక్కదారి పటించారని ఈ విషయంపై పూర్తి విచారణ చేసి ఇందుకు భాద్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బండారం బయటపడడంతో నకిలీ కౌలు రైతు .. సొమ్మును వాలెంటీర్ ఖాతాలో జమ : అర్హత లేకుండా రైతు భరోస సొమ్మును పొందిన నకిలీ కౌలు రైతు పద్మశాలి మద్దిలేటి బండారం వెలుగులోకి రావడంతో ఈ నెల 14వ తేదిన ప్యాలకుర్తి గ్రామ వాలెంటీర్ పద్మశాలి కుమార్ ఖాతాకు రూ. 7.500లను మళ్లించాడు.



2లో

## స్టాఫ్ నర్సుపై డాక్టర్ల దాడి..

-విధులు బహిష్కరించిన నర్సులు

-అర్ధరాత్రి క్యాజువాలిటీలో అయోమయం



2లో

**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 26వ తేది అర్ధరాత్రి క్యాజువాలిటిలో స్టాప్ నర్సుపై దాడి జరిగిందని ఉదయాన్నే స్టాఫ్ నర్సులు అందరు మూకుమ్మడిగా గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈదాడి చేసిన వారు మెడికోస్ అని నర్సులు తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే 26వ తేది కర్నూలులో నిమజ్జన కార్యక్రమం సందర్భంగా క్యాజువాలిటిలో యాక్సిడెంట్ కేసులు చాల ఉన్నవి అందులో భాగంగానే మెడికోస్‌కు సంబంధించిన వారికి తలకు గాయం అయింది. అతనిని ఎమర్జెన్సీ వార్డుకు తీసుకురావడం జరిగింది. అందులో భాగంగానే ట్రీట్‌మెంటు చేయమని కొంతమంది అక్కడ వున్న లేడిస్ స్టాఫ్‌నర్సును ట్రీట్‌మెంట్ చేయమని మూకుమ్మడిగా రావడంతో ఇద్దరు మాత్రమే ఇక్కడ ఉండి మిగతావారు అందరు బయటకు వెళ్లమని లేడిస్ స్టాఫ్ నర్సు చెప్పడం జరిగింది. అయితే వారు మీరు మాకు అలా చెప్పకూడదని అని చెప్పి దురుసుగా ప్రవర్తించారని ఆమె మెయిన్ స్టాఫ్ నర్సుకు విషయం తెలియజేసింది. అతను సైతం వారిని పేషెంట్లు ఎక్కువగా ఉన్నందువల్ల దయచేసి ఇద్దరు ఉండి మిగతావారు బయట ఉండాల్సిందిగా కోరడంతోటి గొడవ మొదలయింది.

## ప్రారంభమునకు నోచుకోని

# పంచాయితీ భవనము



**అమడాల(కోవెలకుంట్ల)సెప్టెంబరు 27ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకున్న గ్రామ మొదటి పౌరునికి కూర్చోవడానికి కూర్చిలేక,అలాగే పాలన చేయడానికి భవనము లేక పోవడముతో నిర్మించిన పంచాయితీ భవనము ఏకంగా 14సంవత్సరాలుగా ప్రారంభమునకు నోచుకోక ప్రస్తుతము శిథిలావస్థకు చేరుకున్న వైనము ఇది.వివరాలోకి వెళ్లితే నాటి ఉమ్మడి అంధ్రప్రదేశ్‌ను పాలించిన ముఖ్యమంత్రి నల్లారి కిరన్‌కుమారురెడ్డి ఒక్క స ంతకము రాష్ట్రవ్యాప్తంగా ఉన్ని గ్రామాల్లో పంచాయితీ భవనాలు నిర్మాణము చేపట్టాలని అదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా పల్లె సీమలు దేశ ప్రగతికి మెట్లు అలాంటి పల్లెసీమను పాలించు మొదటి పౌరునికి పాలన సాగించడానికి అలాగే సభలు సమావేషాలు ఏర్పాటుకు వార్డు మెంబర్లతో సమీక్ష చేయడానికి పంచాయితీ భవనాలు అవసరము అనే ఉద్దేశ్యము నాటి ఉమ్మడి అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమారరెడ్డి ఒక సంతకముతో పంచాయితీ భవనాల నిర్మాణమునకు శ్రీకారము చుట్టారు.ముఖ్యంగా రాజ్యాంగ రిజర్వేషన్ ప్రకారము 30శాతము గ్రామాల్లో ఎస్సి, యస్‌టి, బిసి వారికి రిజర్వేసన్ కల్పిస్తున్న దృశ్య వారు ఎక్కడ పడితే అక్కడ కూర్చోని పాలన సాగించడానికి వీలుపడదు. కాబట్టి నాడు అయన పంచాయితీ భవనాల నిర్మాణమునకు పూనుకున్నారు.ఇందుకు కోసం మహాత్మగాందిజీ జాతీయ ఉపాది పథకము నిదులను వెచ్చించి నిర్మాణము చేపట్టాలని జిఓ విడుదల చేశారు.రూ 10లక్షల మంజూరు చేస్తున్న అదేశాలు జారీ చేశారు దీనితో ఉమ ్మడి అంధ్రప్రదేశ్ వ్యాప్త ంగా అన్ని చోట్ల భవనాలు నిర్మాణము సాగింది.అందులో బాగంగా కోవెలకుంట్ల మండలంలోని అమడాల గ్రామంలో పంచాయితీ భవనము నిర్మాణమునకు గ్రామానికి చెందిన గోపిరెడ్డి దస్తగిరిరెడ్డి అనే రైతు స్థలము కూడా విరాళంగా అందించారు. దీనితో భనవము నిర్మాణము చేపట్టారు.అయితే నేటికి 14 సంవత్సరాలు అవుతున్న ప్రారంభమునకు నోచుకోలేదు. ఉమ్మడి ఎపి విడిపోయి ప్రత్యేకరాష్ట్రం ఏర్పడి కూడా దాదాపు 10సంవత్సరాలు అవుతున్న కూడా ప్రారంబించక పోవడముతో రహస్యము ఏమిటనే వాదనలు వినిపిస్తున్నా, ఎపి ఏర్పడి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి కూడా 4సంవత్సరాలు దాక అయింది. అందులో బాగంగా సచివాలయాలను,అలాగే అర్‌బికె, హెల్త్ క్లినిక్ భవనాలు, అలాగే వ్యవసాయ గిడ్డంగిలు వేగముగా నిర్మాణము చేస్తున్నారు. చాలా చోట్ల పూర్తి అయి ప్రారంభాలు చేపట్టారు కాని 14 సంవత్సరాలు క్రితము నిర్మాణము చేపట్టిన పంచాయితీ భవనము ఎందుకు ప్రారంభమునకు నోచుకోవడము లేదనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది ప్రస్తుతము అ భవనము అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. అలాగే పక్కనే గేదెలకు సంబందించి షెడ్డు ఉండటము చుట్టు నివాసము ఉన్న వారు అక్రమణ చేయడము జరిగింది. దీనికి తోడు భవనానికి వెళ్లడానికి దారి కూడా లేకుండా ముళ్ల పొదలు మూసుకుని పోవడముతో అసలు అక్కడ పంచాయితీ భవనము ఉన్నది అనే విషయాన్నే మరచారు.దీనితో ప్రారంభమునకు ముందే శిథిలమై పోయింది.భవనానికి ఉన్న కిటికీలు,ఇతర ఐరన్ సామాగ్రీ పరుల పాలు అవుతున్నాయి ఇప్పటికైె చిన్న పాటి మరమ్మత్తులు చేస్తే భవనమునకు పెట్టి రూ 10లక్షలు బూడిద పాలు కాకుండా ఉంటుందని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

## గణేష్ నిమజ్జనం

# విజయవంతం

కర్నూలు విద్య, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త: గణేష్ మహోత్సవ కేంద్ర సమితి అధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మహోత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రభుత్వ యంత్రాగం, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు, ప్రభుత్వేతర ప్రతినిధులకు శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ధన్యవాదాలు తెలిపారు. ప్రతికూల వర్షాభావ పరిస్థితుల్లో కూడ నిమజ్జనానికి సిద్ధమైన పరిస్థితుల్లో ఆ భగవంతుని అనుగ్రహంతో కెనాల్ పూర్తిస్థాయి నీటి ప్రవాహంతో నిమజ్జనం సజావుగా పూర్తి అయిందని తెలుపుతూ సంతోషిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం ఊరేగింపు ప్రారంభమయి మధ్యాహ్నం 3 గంటల నుండి నిమజ్జనం మొదలయి బుధవారం మధ్యాహ్నం 11.30 వరకు కొనసాగి పూర్తి అయిందన్నారు. నిమజ్జన విజయవంతానికి సహకరించిన కలెక్టరు, రెవిన్యూ అధికారులు, ముఖ్యంగా శాఖ యంత్రాంగం, జిల్లా పోలీస్ యంత్రాంగం, మున్సిపల్ కమిషనరు, సిబ్బంది వివిధశాఖల అధికారులందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన



**కర్నూలు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు కొరకు వచ్చిన పారిశ్రామికవేత్తల దరఖాస్తులను సత్వరమే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా పరిశ్రమల ఏర్పాటు కోసం వివిధ శాఖల అనుమతుల పురోగతిపై సమీక్షించారు .సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ సమీక్షలో భాగంగా, వివిధ శాఖల అనుమతుల కోసం 86 దరఖాస్తులు రాగా 73 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని,3 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, మిగిలిన 10 దరఖాస్తులను కూడా త్వరితగతిన గడువు లోపు ఆమోదించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటు కొరకు వచ్చిన దరఖాస్తులను తిరస్కరించేటప్పుడు వాటికి సంబంధించిన కారణాలను దరఖాస్తుదారులకు వివరంగా తెలియజేయాలన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు వారి ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పేలా దరఖాస్తుదారులకు సరైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం గురించి అవగాహన కల్పించాలన్నారు ..పరిశ్రమల ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తుల్లో చిన్న చిన్న లోపాలుంటే వాటిని సరిదిద్దే విధంగా దరఖాస్తుదారులకు తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు.. జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి ఇండస్ట్రియల్ పారిశ్రామిక పార్కులో గల ప్లాట్స్ ను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలనిసంబంధిత అధికారులకు సూచించారు.సమావేశంలో ంఖఎఆఅ డైరెక్టర్ హనుమంత రెడ్డి,ంఖఎఎఅ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జి ఎం మారుతి ప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎంఎం ప్రెసిడెంట్ జి ఆర్ కె రెడ్డి, ఎస్సీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజా మహేంద్ర నాథ్, పరిశ్రమల ప్రతినిధులు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు..

## భూమి తక్కువగా చూపించారని

# యువతి ఆత్మహత్యయత్నం..

: తహశీల్దార్ కార్యాలయంలో

పెట్రోల్ పోసుకున్న యువతి..



**కోసిగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** భూ సమస్యను పరిష్కరించడంలో రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భూమి తక్కువగా చూపించారని ఆగ్రహించిన వందగల్లు గ్రామానికి చెందిన సరస్వతి అనే యువతి బుధవారం మధ్యాహ్నం ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడింది..వివరాల మేరకు కోసిగి మండల పరిధిలోని వందగల్లు గ్రామానికి చెందిన నాడిగేని సరస్వతి అనే యువతి గ్రామ పరిధిలోని సర్వే నంబరు 180లో సరస్వతి తమ్ముళ్ల పేరుతో 2 ఎకరాల 31 సెంట్లు సాగు ఉండగా తనకు ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకంలో మాత్రం 2 ఎకరాల 90 సెంట్లు ఉన్నట్లు చూపించడం జరిగింది.. అయితే ప్రభుత్వం ప్రస్తుతం చేస్తున్న రీ సర్వేలో భాగంగా సరస్వతి తమ్ముళ్లకు చెందిన సాగు భూమి 2 ఎకరాల 31 సెంట్లు ఉన్నట్లు తేలింది.. కాగా తనకు ఇంకా తన పాస్ పుస్తకంలో ఉన్నట్లుగా మిగిలిన 59 సెంట్లు కూడా కావాలని, తనకు ఈ మిగులు భూమిని చూపించాలని పలుమార్లు రెవిన్యూ కార్యాలయానికి వినతి పత్రం అందించింది.. అయితే సాగు ఎంత వరకు చేస్తున్నారనేది రీ సర్వేలో తేలడంతో 2 ఎకరాల 31 సెంట్లలో మాత్రమే గత కొన్ని ఏండ్ల నుండి సాగులో ఉన్నట్లు అందుకే రీ సర్వేలో చూపించడం జరిగిందని రెవిన్యూ అధికారులు సరస్వతికి తెలపడం జరిగింది.. కాగా తనకు ఇంకా మిగిలిన భూమి చూపించక పోతే తాను ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి కార్యాలయం ఆవరణంలోనే తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపైకి పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడింది.. దీంతో అక్కడే ఉన్న కొంత మంది ఈ సంఘటనను గమనించి ఆమె చేతిలో ఉన్న పెట్రోల్ సీసాను లాక్కున్నారు.. వెంటను ఆ ఒంటిపై నీరు పోసి సముదాయించారు.. అయితే పెట్రోల్ ప్రభావంతో యువతి కాస్తా స్పృహ కోల్పోవడంతో చికిత్స నిమిత్తం వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు..

**తహశీల్దార్ వివరణ:** రెవిన్యూ కార్యాలయంలో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి యువతి పాల్పడిన సంఘటనపై తహశీల్దార్ రుద్రగౌడ్ వివరణ ఇచ్చారు.. వందగల్లు గ్రామ పరిధిలోని సర్వేనం.180లో సుమారు 108 ఎకరాల మేరకు బంజర్ భూమి ఉందని, ఇందులో అందరు సాగులో ఉన్నారన్నారు.. అయితే ఇదే సర్వే నం.లో సరస్వతి అనే యువతి తమ్ముళ్లు 2 ఎకరాల 31 సెంట్లు మాత్రమే సాగులో ఉన్నారని తెలిపారు.. అయితే తనకు ఇచ్చిన పాస్‌పుస్తకంలో 2 ఎకరాల 90 సెంట్లు ఉండడంతో మిగిలిన భూమిని ఇవ్వాలని ఇవ్వక పోతే పరిణామాలు ఉంటాయని బెదిరించిందన్నారు.. కాగా వీరు సాగు చేస్తున్న భూమికి సంబందించి సంక్రమణ పట్టాలు గానీ డీ పట్టాలు గానీ లేవని, బంజారు భూమి కావడంతో సాగు ఉన్నంత వరకే భూమి చూపించడం జరిగిందని వివరణ ఇచ్చారు.. ముఖ్యంగా కార్యాలయపు వేళల్లో విధులకు ఆటంకం కలిగిస్తూ ఆత్మహత్యకు పాల్పడి తమను బెదిరించడం జరిగిందన్నారు..

# హైదరాబాద్ అభివృద్ధి చేసింది చంద్రబాబే



**కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మరియు అవశేష ఆంధ్ర ప్రదేశ్‌కు ఎనలేని సేవలను అందించిన నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రొద్భలంతో సిఐడి అక్రమ కేసు బనాయించి జైలుకు పంపింది. వారి అరెస్టుకు నిరసనగా దేశవ్యాప్తంగా అందోళనలు జరుగుతున్నాయని హైదరాబాద్‌లో అందోళన చేస్తున్న వారిపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కెటిఆర్ అసందర్భోచిత వ్యాఖ్యాలు చేయడం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి తీవ్రంగా ఖండిచారు. బుధవారం చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ కర్నూలు నియోజకవర్గంలో టీజి భరత్ అధ వ్యర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన సందర భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రకటిత ఎమర్జెన్సిని గురించి కొంత మంది పక్కరాష్ట్రలకు చెందిన సహచరులు ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీ అమలులో ఉందా అని ప్రశ్నిస్తున్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని అంక్షలు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ నుంచి రాజమ ండ్రి వరకు చంద్రబాబు నాయుడుకు మద్దతుగా కార్ల ర్యాలీతో వస్తున్న ఐ టి ఉద్యోగులపై అంక్షలు పెట్టడం ఆంధ్రప్రదేశ్ వారు ఇక్కడ అందోళన చేపట్టకూడదని మంత్రి కేటిఆర్‌కు జగన్‌తో వున్న లోపాయికారి ఒప్పందాల కారణంగా ఆంధ్రులను కించపరిచేలా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న అందోళనలు రోజు రోజుకు అధికమవుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కు మాత్రం కనిపించడం లేదన్నారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా వన్‌సైడ్‌గా వైసీపీకి అనుకూలంగా వ్యవహారించి నియంత జగన్‌కు పూర్తిగా తొత్తులుగా వ్యవహారిస్తున్నా శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతున్నా ఎందుకు జోక ్యం చేసుకోవడం లేదని ఇప్పటికైనా రాష్ట్రంలో శాంతిభద్రతలపై నివేదిక తెప్పించుకొని రాష్ట్రంలో అరాచకాలను అరికట్టెందుకు ప్రజాస్వామ్యాన్ని కాపాడుందుకు రాష్ట్రపతి పాలన విధించి ఎన్నికలు జరపాలని కేంద్రాన్ని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్రకుమార్, ఎస్ అబ్బాస్, నాగరాజు యాదవ్, మంచాలకట్ట భాస్కర్‌రెడ్డి, వినోద్‌కుమార్‌చౌదరి, ఎల్లప్ప, రాజ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ హాస్టల్ వార్డెన్లను కాంట్రాక్టు విధానంలోకి మార్పులు చేయాలి

:- విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకి వినతిపత్రం అందచేసిన గర్ల్స్ హాస్టల్ వార్డెన్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సుధారాణి,సుమలత

**ఆలూరు,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** ఏపి మోడల్ హాస్టల్ వార్డెన్లను కాంట్రాక్టు విధానంలోకి మార్పులు చేయాలని ఏపి మోడల్ స్కూల్స్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సుధారాణి, సుమలతలు అన్నారు. బుధవారం విజయవాడలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్‌లను కలిసి వారు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమ సేవలను,విద్యాఅర్హతను పరిగణలోకి తీసుకుని మినిమమ్ టైం స్కేల్ వర్తింపచేయాలని కోరారు. అలాగే ఔట్‌సోర్సింగ్‌లో మోడల్ స్కూల్స్‌లో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ టీచర్స్,పిఈటిలను కాంట్రాక్టు విధానంలోకి మార్పు చేసిన ప్రభుత్వం వార్డెన్లను మాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కెజిబివిలో విలీనం చేసినా అక్కడ పనిచేస్తున్న సిఆర్‌టిల తరహాలో కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్పు చేయాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.



# జిల్లాను టూరిజంగా అభివృద్ధి చేద్దాం - జిల్లా కలెక్టరు



**నంద్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** నూ తనంగా ఏర్పడిన నంద్యాల జిల్లాలో అపారమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని పర్యాటక రంగంలో విశేష కృషి చేసిన వివిధ వ్యక్తులు జిల్లాలో ఉండడం గర్వకారణం. నంద్యాల్లో ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర భంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. మార్కెట్‌యార్డు టెకె ్క నుంచి విద్యార్థులచే గాంధీ చౌక్ వరుకు ర్యాలీ నిర్వహించారు. జిల్లాలో ఎన్నో పురాతనమైన కట్టడాలు, శిల్పాలు, నవనందులు ఉన్నాయన్నారు. పర్యాటక రంగానికి కొత్తరూపునిచ్చే కార్యక్రమాలు చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో టూరిజం శాఖ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వారు చైతన్యవంతులు కావాలన్నారు మన జిల్లాకు రాష్ట్రస్థాయిలో నాలుగు ఎక్సలెన్సి అవార్డులు రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. బెలుం గృహల్లో ఉన్నటువంటి ప్రతే ్యకత, పాండురంగాపురం గ్రామానికి రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం, శ్రీశైలం పుణ్యక్షే త్రంలో వున్న హరితా రెస్టారెంట్‌కు గుర్తింపు ఇవ్వడం, అహోబిలం దేవాలయానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపురావడం విశేషం అన్నారు. కార్యక్రమంలో టూరిజం అధికారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ కౌలు రైతుల పేరుతో భరోసా నిధులు మాయం

(మొదటి పేజీ తరువాయి)

**వాలెంటీర్ల చేతుల్లో ప్రజల ఆస్తుల వివరాలు ఉంచడం వల్లే మోసాలు ..! :** ప్రభుత్వ పనులన్నీ వాలెంటీర్ల అజమాయిషి చేతిలోనే పాలన సాగించడం వల్లే ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పక్ష పార్టీలైన తెలుగుదేశం,జనసేన సేన,వామపక్షాల పార్టీల సైతం వాలెంటీర్ల వ్యవస్థను ఎత్తివేయాలని ఒక పక్క గొంతెత్తి కూస్తున్నా... ప్రభుత్వ వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. అందుకే ప్రభుత్వం పేద ప్రజలకు అందించే సంక్షేమ పథకాల ద్వారా అందించే నిధుల్లో అర్హులైన లబ్ధిదారులకు



కోడుమూరు తాహశీల్దార్ జయ్యన్నకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

అందకుండా పక్కదారి పడుతున్నాయనే విషయం సర్వత్రావ్యక్తం అవుతోంది.

**అధికారుల ప్రమేయం లేక పోతే భరోసా నిధులు ఎలా పక్క దారి పట్టుతాయి ..? :** ప్రభుత్వం రైతులకు అందించే భరోసా నిధుల మంజూరులో మండల స్థాయిలోని అధికారుల ప్రమేయం లేకుండా నకిలీ కౌలు రైతుల ఖాతాలకు ఎలా జమ అవుతాయని గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ వెలుగు చూసిన అవినీతిపై కోడుమూరు మండల స్థాయిలో ఉండే అధికారులపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఇందుకు భాద్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## స్టాఫ్ నర్సుపై డాక్టర్ల దాడి..

**(మొదటి పేజీ తరువాయి) :** పేషెంట్ తాలుకు వారు నువ్వు మాకు చెప్పిందే ఏమిటీ మేం కూడ హౌస్‌సర్జన్ డాక్టర్లమే అంటూ అతను వాగ్వివాదానికి దిగడంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈతరుణంలో స్టాఫ్‌నర్సు అయిన మహమ్మద్ ఇర్ఫాన్‌పై ఒక దశలో దర్భాషలాడుతూ దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకోవడం కూడ జరిగిందని మహమ్మదీ ఇరా ్ఫన్ తెలిపారు. ఈవిషయంపై అధికారులకు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. రాత్రి జరిగిన ఈసంఘటనకు తనకు వారి నుండి ప్రాణహాని ఉన్నట్లు పోలీస్‌స్టేషన్ కంప్లైంట్ ఇచ్చారు. ఇదేవిషయమై సూపరింటెండెంట్ వెంకటరంగారెడ్డికి స్టాఫ్ నర్సులు అందరు కలిసి కంప్లైంట్ చేయడంతో ఆయన జరిగిన విషయాన్ని తెలుసుకొని న్యాయం జరిగేలా ఒక కమిటీ వేస్తున్నట్లు తెలిపారు.ఇలా ఉండగా డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది క్యాజువాలిటీలో అక్కడ పనిచేయాలంటేనే వణికిపోతున్నారు. అర్ధరాత్రి ఏమైనా యాక్సిడెంట్ కేసుల వచ్చినా సిరియస్ కేసులు వచ్చినా సిబ్బంది తక్కువ ఉన్నప్పుడు పేషెంట్ తాలుకు వారు అక్కడ స్టాఫ్‌పై ప్రవర్తించడం, దౌర్జన్యం చేయడం పలుమార్లు జరిగాయని గుర్తుచేయడం వార్తలలో ఎన్నిసార్లు వచ్చినా కఠినమైన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకమీదటైన ఇలా జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకుంటారని వారి బాధను వెల్లబోసుకున్నారు. ఆసుపత్రి అధికారులు ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపడతారని అక్కడి వచ్చినవారందరు అనడం జరిగింది.

## మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలలో భాగంగా ముస్లిం సోదరుల భారీ ర్యాలీ

**బేతంచెర్ల,సెప్టెంబర్27,ప్రభాతవార్త:** ముస్లింల ప్రవక్త అయిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే మిలాదునబీ వేడుకల్లో భాగంగా బుధవారం మండలంలోని ముస్లిం సోదరులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.మండల ఖాజీ నూర్ అహమ్మద్,వక్ఫ్‌బోర్డు,ఉర్దూ అకాడమీ ప్రతినిధులు ముర్తుజావలి,ఖాజా ఉసేన్‌ల ఆధ్వర్య ంలో జెండా మసీదు నుంచి కొత్తబస్టాండ్ వరకు ప్రవక్త బోధనలను నినాదిస్తూ భారీ ర్యాలీని చేపట్టడం జరిగింది.పాతబస్టాండ్‌లో ర్యాలీని ఉద్దేశించి మండల ఖాజీ మహమ్మద్ ప్రవక్త బోధనలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు,ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్థిక మంత్రి బుగ్గన జన్మదిన వేడుకలు

**బేతంచెర్ల,సెప్టెంబర్27,ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బుగ్గన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను కొనియాడారు.అలాగే డోన్‌లో వందపడకల ఆసుపత్రి,బేతంచెర్లలో వాల్మీకి భవనం,ఆర్టీసీ బస్టాండ్,పాలిటెక్నిక్,ఐటీఐ,ఎంజేపీ స్కూల్,స్కిల్‌డెవలప్‌మెంట్,ఎన్‌హెచ్ నిర్మాణ పనులకు సంబంధించిన ఫోటోలను ప్రదర్శించిన ప్లెక్సీలను పట్టణంలోని ప్రధాన కూడలిలో ప్రదర్శించడం జరిగింది.నియోజకవర్గ ప్రజలు ఎంతో అదృష్టం చేసుకున్నారని కనివిని ఎరుగని రీతిలో ఆర్థిక మంత్రి బుగ్గన ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందని వారన్నారు.చాలా కాలంపాటు ఇలాంటి సేవలు అందిస్తూ ప్రజా జీవన ప్రమాణాలను పెంచడంలో ఆర్థిక మంత్రి ప్రజలకు అండగా ఉండాలని వారు కోరుకున్నారు.అనంతరం కేక్‌ను నాయకులు,కార్యకర్తలు ఒకరికొకరు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడు,వాల్మీకి ఫెడరేషన్ అధ్యక్షులు మురళీకృష్ణ,గోరుమానుకొండ సర ్పంచ్ కె.వెంకటేశ్వర్లు,వైసీపీ నాయకులు బీరవోలు నాగేశ్వరరెడ్డి,రుద్రవరం నారాయణ,గూని నాగరాజు,చంద్రశేఖర్ శెట్టి,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీపీఎస్ జీవో ప్రతులను తగలబెట్టిన ఏపీటీఎఫ్

**బనగానపల్లె,సెప్టెంబర్27,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నిరంకుశంగా వ్యవహరించి జీపీఎస్ బిల్లును ప్రవేశపెట్టి ఏకపక్షంగా ఆమోదించిన ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఎదురుగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవస్వామి,జిల్లా సహ అధ్యక్షులు ఎం.మధుసూదన్‌రావుల ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ జిల్లానాయకులు,ఫెడరేషన్ శ్రేణులు మాయదారి జీపీఎస్ మాకొద్దంటూ జీవో ప్రతులను దగ్ధం చేసి కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీపీఎస్ వద్దు ఓపీఎస్ ముద్దని నిరసనలు,నినాదాలు చేసినప్పటికి ప్రభుత్వం పెడచెవిన పెట్టి జీపీఎస్ బిల్లును ప్రవేశపెట్టిందని దాన్ని ఎంతమాత్రం సహించబోమని జీపీఎస్ బిల్లును వెంటనే వెనక్కు తీసుకోవాలని వారు కోరారు.రాష్ట్ర ఫెడరేషన్ మొదటి నుంచి సీపీఎస్,జీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తుందని జీపీఎస్ బిల్లును వెంటనే వెనుక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎస్ బనగానపల్లె డివిజన్ కన్వీనర్ అబీబుల్లా,ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు వెంకటకృష్ణుడు,రాష్ట్ర కౌన్సిలర్లు వి.సుబ్బరాయుడు,పి.సుబ్బరాయుడు,అవుకు మండల ప్రధాన కార్యదర్శి ఓబులేసు,నాయకులు కుమార్‌బాబు,రాజు నాయక్,గోవింద నాయక్,ఈరన్న,యాగంటప్ప,వెంకటేశ్వరరెడ్డి,బాలాజీ నాయక్,సుధాకర్,రఫి, ఎన్.ఎం.రఫి,మహబూబ్ బాషా,హిదయతుల్లా,మదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయరంగానికి చీకటి రోజు

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ఉద్యమాలు చేస్తున్న తరుణంలో శాసన సభలోమెజార్టీ ఉన్నందున రాష్ట్రంలో ఉన్నమూడున్నర లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల మనోభావాలకు వ్యతిరేకంగా నేడు శాసన సభలుఒ జిపిఎస్ బిల్లు అమోదించింది. పాత పెన్షన్ విధానం వల్ల 40 సంవత ్సరాల తరువాత ప్రభుత్వంపై పెనుభారం పడుతుందని,కాంట్రిబ్యూషన్ పెన్షన్‌లో ప్రభుత్వ కాంట్రిబూ య్షన్ కూడ లేకుండా జిపిఎస్ విధానం తేవడం దారుణం. దీనిని ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఖండిస్తుంది. ఉధ్యాయ, విద్యారంగ నిపుణులకు అభిప్రాయాలకు విరుద్దంగా ఎన్ఇపిని అమలులోకి తెచ్చారు. స్కూల్ మెర్జింగ్‌చేయడం ద్వారా ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగంను నాశనం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు ఇష్టం లేకుండా ఐ ఆర్ సి ఫిట్మెంట్ ఇచ్చి ఘనత వహించారు. ఓపిఎస్ కావాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాడుతుంటే ప్రభుత్వ విధానం పేరుతో జిపిఎస్ అమలులోకి తెస్తుందన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన సరెండర్ లీవ్‌లు బకాయిలు సుమారు రెండు సంవత ్సరాలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయి. మెడికల్ బిల్లులు, ఏపిజిఎల్ఐ బిల్లులు అనేకం పెండింగ్‌లో ఉన్నాయి. సిపిఎస్ మరియు జిపిఎస్‌లకు అప్షన్ ఇచ్చిన విధంగా ఓపిఎస్‌కు కూడ అప్షన్ అవకాశం ఇస్తే బాగుటుంది. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయాల్సిందిగా కోరారు.

## వరల్డ్ హార్టుడే కార్యక్రమంపై అవగాహన



**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ప్రపంచ హృదయ దినోత ్సవ వేడుకలు సెప్టెంబరు 29-2023 శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు కర్నూలు హెల్త్‌క్లబ్ ఏ క్యాంపు నందు నిర్వహిస్తున్నట్లు డా.పి చంద్రశేఖర్ ఎండి డిఎంఎఫ్ఎసిసి కార్డియాలజిస్టు, కార్యదర్శి కెహెచ్ఎస్ కర్నూలు తెలియజేశారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డా.జార్జీజోషప్ ఎండి, డిఎం,ఎఫ్‌సిఎస్ఐ క్రిస్టియన్ మెడికల్ కళాశాల కార్డియాలజి ప్రొఫెసర్ వస్తున్నట్లు తెలిపారు. అత్యుత్తమ వ్యక్తి అఫ్ ది ఇయర్ అవార్డు అందుకుంటారు. అనంతరం తన ప్రసంగాన్ని వివరిస్తారు. ఏపీ సిఎస్ఐ, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా అధ్వర్యంలో ఈప్రపంచ హృదయ దినోత ్సవ వేడుకలు నిర్వహిస్తారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజి వెంకటేష్, మాజీ మంత్రి, జిల్లా కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేట్, డా.జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, మరియు గేస్ట్అఫ్ అనర్స్ రాంశంకర్ నాయక్, రిటైర్డు ఐఎఎస్, నరసింహారావు రీజినల్ హెడ్ యూనియన్ బ్యాంకు ఇండియా కర్నూలు, డా.వసంతకుమార్ కార్డియాలజిస్టు,డా.ఎల్వి సహదేవుడు సీనియర్ సర్జన్ నంద్యాల, డా.చంద్రశేఖర్ హార్టుఫౌండేషన్ సెక్రెటరీ కల్యూర చంద్రశేఖర్, డా.భవానీ ప్రసాద్ ఫిజిషియన్, డా.వసంతకుమార్ కార్డియాలజిస్టు పాల్గొంటారని ఈకార్యక్రమానికి ప్రతిఒక్కరు హాజరయి తమ ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకుంటారని అంతేకాకుండా పలు సూచనలు, సలహాలు పొందుతారని తెలియజేస్తున్నాం. అలాగే ప్రతి జర్నలిస్టుకు సంవత ్సరంలో ఒకసారి ఉచితంగా పరీక్షలు చేయబడునని తెలియజేశారు.

## జగన్‌మోహన్‌రెడ్డి పాలన దున్నపోతుపై వర్షంలాంటిది

:- టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి

**మంత్రాలయం,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన దున్నపోతుపై వర్షం కురిసినట్టుందని టిడిపి నియోజకవర్గ ఇంచార్ ్జ పాలకుర్తి తిక్కారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డిలు ఎద్దేవ చేశారు. బుధవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు మద్దతుగా మేముసైతం అంటూ కోసిగి క్లస్టర్ యూనిట్,బూత్ సభ్యులు 16వ రోజు చేపట్టిన రిలేనిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ఏ తప్పు చేయకున్నా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం వైసిపి తుగ్లక్ పాలనకు నిదర్శనమన్నారు. చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం దున్నపోతుకు వినతిపత్రం అందచేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు శివబాల,యువ నాయకుడు నాగసేన,మాధవరం అమర్‌నాథ్‌రెడ్డి, మాలపల్లి చావడి వెంకటేష్,అశోక్‌రెడ్డి,విజయరామరెడ్డి,పవన్ కుమార్, ఎంపిటిసి వెంకటేష్,మేకల నరసింహ,చిదానంద,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లను కరువు మండలంగా ప్రకటించాలి

**గోనెగండ్ల సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** గోనెగండ్ల ను కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ రైతు సంఘం ఉపాధ్యక్షుడు పంపన్నగౌడ్,సీపీఐ మండల కార్యదర్శి నాగప్పలు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో రైతులు ఖరీఫ్‌లో వేసుకున్న పంటలు పత్తి,మిరప,ఆముదం, కంది,వేరుశనగ,సజ్జ,కొర్రలు,మొక్కజొన్న,తదితర పంటలు ఆరకోర వర్షాలతో దెబ్బతిన్నాయి.కావున నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నష్టపోయిన రైతులకు రూ.50వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలి.అలాగే పంట బీమా,రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాల యంలో వీఆర్ఓ కిశోర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో శ్రీనివాసులు,రఘు,మురళి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు లేనిది రాజ్యం లేదు-హెల్పింగ్‌హ్యాండ్స్

**వెల్దుర్తి,సెప్టెంబర్27,ప్రభాతవార్త :** రైతు లేనిది రాజ్యం లేదని హెల్పింగ్‌హ్యాండ్స్ యూత్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు అన్నారు.స్థానిక సొసైటీ కార్యాలయంలో ఆయన కమిటీ సభ్యులతో కలిసి రత్నాపల్లి పంచాయతీ మజారా గ్రామమైన యాదరాళ్ల గ్రామ రైతు రామక్రిష్ణను శాలువ,పూలమాలలతో సనా ్మనించారు.ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లా డుతూ కడుపునిండా మనం భోజనం చేస్తున్నామంటే రైతు పొలంలో ఎండనక,వాననక ఆరుగాలం కష్టపడడమే అన్నారు.ఆ రైతులకు నేడు కష్టమొచ్చిందన్నారు.సకాలంలో వానలు రాక,పంటలు పండక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు.తాము పప్పు అన్నం తింటుంటే రైతులు పురుగులమందులే పెరుగన్నం లాగా తిని తనువు చాలిస్తు న్నారన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏడాదికి ఒకసారి రైతులకు నష్టపరిహారం,రైతుభరోసా వంటి పథకాలు ఇస్తున్న అవి రైతులకు ఈ కరువులో చాలడం లేదన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రూ.5వేలు ఫించన్ పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈశ్వరయ్య,బాలక్రిష్ణ,అంజి తదితరులు పాల్గొన్నారు.

**--కాశిరెడ్డినాయన అన్నదాన సత్రానికి 50 కేజీల బియ్యం విరాళం...**

బ్రహ్మగుండం సమీపంలోని హనుమాన్ దేవాలయం నిర్వాహకులు చేపట్టిన కాశిరెడ్డి నాయన అన్నదాన సత్రానికి 50 కేజీల బియ్యాన్ని వెల్దుర్తి గ్రంథాలయాధికారిణి కవితబాయి గ్రంథాలయ కమిటీ సభ్యులు,హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు దా ్వర అందించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ అన్నదానానికి బియ్యం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్న కవితబాయి కుటుంబం పేరున పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందించారు.

## కొడుకు బాగుండాలి..కోడలు భర్తని కోల్పోవాలి..అన్నట్లుంది సిఐడి తీరు..

:- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** కొడుకు బాగుండాలి..కోడలు భర్తని కోల్పోవాలి..అన్నట్లు ఉంది సిఐడి తీరు.. అని టిడిపి మాజీ ఇంచార్ ్జ గుడిసె కృష్ణమ్మ అన్నారు. బుధవారం మండగిరి పంచాయతీ నందు ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ప్రజలకు తెలియజేస్తూ,పోస్టు కార్డు ప్రతి ఇంటి నుండి సంతకాల సేకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఇన్నర్ రింగు రోడ్డు కోసం ఒక్క ఎకరా భూమి కూడా సేకరించలేదని ఆ పనిని మొదలు పెట్టలేదని ఏ రకమైన బడ్జెట్‌ను కేటాయించ లేదన్నారు. 2018 సెప్టెంబరులో నోటిఫికేషన్ ఇవ్వడంతో ఆగిపోయిందన్నారు. లేని ఐఆర్ఆర్‌పై సిఐడి హడావుడి దేనికి..?వైసిపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. పుట్టని బిడ్డకు పెళ్లిచూపులు అన్నట్లు వేయని రోడ్డుకు రూ.2400కోట్లు లబ్ధి అంటున్నారని మండిపడ్డారు. వేలకోట్లు విలువ ఉన్న హెరిటేజ్‌కు రూ.8కోట్లు లాభమనడం హాస్యాస్పదం అన్నారు. 350ఎకరాలు లింగమనేనికి ఉంటే 15ఎకరాలకు పక్కగా రోడ్డు వెళుతుందని చెప్పడం అవివేకమని 6కి.మీల అవతల ఉన్న రామకృష్ణా హౌసింగ్ వారికి ఎలా లబ్ధి చేకూరిందని,2013లో తీసుకున్న రామకృష్ణా హౌసింగ్ భవన నిర్మాణ అనుమతులకు సింగపూర్ సంస్థతో కుట్ర చేశారన్న ఒక్క ఆరోపణకైనా ఆధారం కానీ,చేసిన వారికి జ్ఞానం ఉన్నట్లుగా కనిపించడం లేదన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డుపై వైసిపి చేసేది కేవలం రాజకీయ ప్రేరేపిత ఆరోపణలు మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. 1980నుండి భూములు ఉన్న లింగమనేని సంస్థకు ఇన్నర్ రింగ్‌రోడ్డు వల్ల 14ఎకరాలు కోల్పోతుందని కోర్టుకు అఫిడవిట్ ఇచ్చింది లేని ఇన్నర్ రింగ్ రోడ్డు వల్ల లబ్ధి చేకూరితే నాటి సీఆర్డీఏ కమీషనర్ శ్రీకాంత్‌పై ఎందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. క్విడ్ ప్రోకో,ఇన్‌సైడర్ ట్రేడింగ్ లాంటి పదాలను తన కేసుల ద్వారా పరిచయం చేసిన జగన్‌రెడ్డి ఆ బురదను తెదేపాకి అంటకట్టడం తప్ప మరొకటి కాదని ఆమె వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,వడ్డేమాన్ గోపాల్,మాజీ ఎంపిపి మురళీ, సాదిక్‌వలి,బాబురావు,నాగేంద్ర,రాఘవేంద్రరెడ్డి,ధణాపురం నాగిరెడ్డి,అరుపాలి బాలరాజు,రామాంజ నేయులు,భారత్ వీరేష్,నాయకులు పాల్గొన్నారు.

## తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి

**పత్తికొండ,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎన్ కృష్ణయ్య,బి రంగస్వామి,సీనియర్ న్యాయవాది ఏ సత్యనారాయణ,ఐఎఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి సురేంద్రకుమార్‌లు డిమాండ్ చేశారు. ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ (ఐఎఎల్)రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం పత్తికొండ బార్ అసోసియేషన్ మరియు ఐఎఎల్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయస్థాన కాంపౌండ్ ఆవరణలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని న్యాయవాదులకు రక్షణ చట్టం లేని కారణంగా దేశవ్యాప్తంగా నిత్యం న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయన్నారు. మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు చాలాకాలంగా డెత్ బెనిఫిట్స్ పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్,జూనియర్ న్యాయవాదులు హెచ్‌కె లక్ష్మన్న,ఎం మల్లికార్జున,రమేష్ బాబు,బాలభాషా,సుధకృష్ణ, రవిప్రకాష్,జతంగి రాజు,మధుబాబు,బిటి నాగలక్ష్మయ్య,పంపాపతి,వెంకటేశ్వర్లు,నరసింహులు,కబీర్ దాస్,వీరేష్,ఎల్ నెట్టేకల్,వాసు,దేవానాయుడు తదితరులున్నారు.

## ఘనంగా సిఎస్ఐ సంస్థ ఆవిర్భావ వేడుకలు

**మంత్రాలయం,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:**నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో సిఎస్ఐ(చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా) ఆవిర్భావ వేడుకలు గురువారంఘనంగా జరిగాయి.డివిజనల్ ఛైర్మెన్ వేదనాయకం ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు బైక్‌ర్యాలీనిర్వహిం చారు.ఈ సందర్భంగా వేదనాయకం మాట్లాడుతూ భారతదేశాన్ని రెండు భాగాలుగా విభజించినట్లు తెలిపారు.ఇందులో సిఎస్ఐ(చర్చ్ అఫ్ నార్త్ ఇండియా),సిఎస్ఐ అనే రెండు విభాగాలుగా చేసినట్లు తెలిపారు.ఈ సంస్థ గతంలో టివిఎం(తెలుగు విలేజ్ మిషన్)లో ఉండేదన్నారు.1956లో టివిఎం మిషన్‌ను సిఎస్ఐలో విలీనం చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం సిఎస్ఐ సంస్థ బిషప్ పి.ఐజక్ వరప్రసాద్ ఆధ్వర్యంలో సేవలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాధవరం పాస్టర్ పురుషోత్తం, సంఘపెద్దలు యోబు,సుందర్‌రాజు,ప్రభుదాసు,దేవదాసు,కయిూను,కుమార్ పాల్గొ న్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు పకడ్బందీగా నిర్వహించాలి

**కర్నూలు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** ఈ నెల 30 వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష,హౌసింగ్, రీ సర్వే, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు,ఎంపీడీఓలు,హౌసింగ్ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షకు ఇంటింటి సర్వే జరుగుతోందని, ఇంకా 5 సచివాలయాల్లో సర్వే పెండింగ్ ఉందన్నారు..కర్నూల్ అర్బన్, ఆలూరు రూరల్, మంత్రాలయం, కోసిగి మండలాలలో ఈ సర్వే పెండింగ్ ఉందని, వాలంటీర్లతో ఈ సర్వే పూర్తి చేయించాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు... సర్వే కి సంబంధించిన పురోగతి నివేదిక ప్రతి గంటకు నా దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ని అదేశించారు. అలాగే అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో కూడా వాలంటీర్లతో సర్వే పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ నుండి గ్రామాల్లోని వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌తో పాటు, పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న భూ హక్కు పత్రాలను త్వరితగతిన పంపిణీ చేయాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు..జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ భూ హక్కు పత్రాలు పంపిణీ చేయడంలో సి.బెళగల్, ఓర్వకల్, కర్నూల్, గూడూరు మండలాలలో ఇంకా పెండింగ్ ఉన్నాయని రేపు సాయంత్రం లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల తహసిల్దార్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ కి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను ఆదోని, మంత్రాలయం మండలాలు సాధించడం లేదని నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల తహసిల్దార్లను అదేశించారు. ఆర్డిఓ, సబ్ కలెక్టర్ లాగిన్లలో మ్యుటేషన్ కి సంబంధించి పెండింగ్లో ఉన్న గ్రౌండ్ వాల్యుయేషన్ పనులు త్వరితగతిన పరిశీలించి జెసి లాగిన్ కి పంపాలని తహశీల్దార్ లను ఆదేశించారు.టెలికాన్ఫరెన్సో డిపివో నాగరాజు నాయుడు, ట్యునీ రామ గిడ్డయ్య, హౌసింగ్ పిడి సిద్ధలింగ మూర్తి, సర్వ శిక్ష అభియాన్ పిఒ వేణుగోపాల్, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు అరికట్టండి

:- మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రామచంద్రయ్య

**హొళగుంద,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** బాల్య వివాహాలను అరికట్టాలని హొళగుంద మండల ప్రత్యేక అధికారి రామచంద్రయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రమైన హొళగుందలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శీభారాణి ఆధ్వర్యంలో అంగన్‌వాడి కార్యకర్తలు,మహిళా సంరక్షణ అధికారులు బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే నష్టాల గురించి ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎంపిపి నూర్జహాన్,జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కురువ బుజ్జమ్మల అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి రామచంద్రయ్య,ఎంపిడిఓ సువాసినమ్మలు మాట్లాడుతూ చిన్నవయసులో బాలికల పెళ్లిళ్ల చేయడంతో ఎన్నో అనర్థాలు జరుగుతారన్నారు. గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగకుండ బాలికల తల్లిదండ్రులకు అంగన్‌వాడి కార్యకర్తలు,మహిళా సంరక్షణ అధికారులు వెళ్లి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు ఉమాదేవి,ఇందిరారాణి,లేపాక్షి,మేనకరాణి,ఐరావతి,ఎల్లమ్మ,ఈరమ్మ,సరస్వతి,పారిజాత,రజిని,లక్ష్మీ,దుర్గమ్మ,మంజుల,మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన వైద్య సిబ్బందికి ఘనంగా సన్మానం

**దేవనకొండ,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య,సూపర్‌వైజర్లు రామ్మోహన్,ఉమాభాయిలకు బుధవారం వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యులు విజయభాస్కర్,కళ్యాణ్, అరుణజ్యోతి,అతావుల్లా,మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబాలు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు పనిచేసిన సేవలు మరవలేనివని పేర్కొన్నారు. వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంచి మంచి సేవలు అందిస్తూ గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ రంగస్వామి,సూపర్‌వైజర్లు హనుమంతయ్య,శ్రీధర్,పద్మావతి పాల్గొన్నారు.

## చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

:- ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్‌లు వైకుంఠం మల్లికార్జునచౌదరి, వీరభద్రగౌడ్



**ఆలూరు,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడును వెంటనే విడుదల చేయాలని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్‌లు వైకుంఠం మల్లికారు ్జనచౌదరి,వీరభద్రగౌడ్‌లు అన్నారు. బుధవారం పట్టణంలో ఆలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు కోసం మేము సైతం 3వరోజు న్యాయవాదులు ప్రవీణ్‌కుమార్,షేక్షావలి,వాయు జోత్తమరావు తదితరు చేపట్టిన నిరాహార దీక్షకు వారు మద్దతు తెలిపారు. ఈ దీక్ష శిబిరాన్ని ఆలూరు నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ఆదినారాయణ,టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు అశోక్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం అమానుషమన్నారు. సైకో జగన్‌ను ఇంటికి పంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. అక్రమ కేసులు పెట్టిన వారు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే సరైన బుద్ధి చెబుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని నాయకుడు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి

**ఆదోని రూరల్,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మచ్చలేని నాయకుడని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్ ్జ నీలకంఠప్ప అన్నారు. కోట్ల విజయసభ్కార్‌రెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని కోట్ల సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనపిస్తున్నాయని గుర్తుచేశారు. సాగునీటి ప్రాజెక్టులకు,కెసి కెనాల్,ఎల్ఎల్‌సి ఆధునీకరణ పనులకు వందలకోట్లు మంజూరుకు కృషి చేసిన వ్యక్తి అన్నారు. రైతులకు రూ.50లకే విద్యుత్ అందించడమే కాకుండ బడుగు,బలహీన వర్గాలకు శాశ్వత గృహ నిర్మాణాలు చేపట్టి మహిళల ఆత్మగౌరవం కోసం ఏకంగా మద్యపానాన్ని నిషేదించి డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక సాధికారతకు పాటుపడ్డారన్నారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి రెండుసార్లు జిల్లా పరిషత్ చైర్మన్,6సార్లు లోక్‌సభ సభ్యులుగా,ఉమ్మడి రాష్ట్రానికి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా,కేంద్రమంత్రి సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దిలీప్‌దోకా,పట్టణ సెక్రటరీ సాయినాథ్,యూత్ కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి వీరేష్,శ్రీనిత్,నిస్సార్,అహ్మద్,మద్దిలేటి,రాము తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున పూర్వపు విద్యార్థుల సమ్మేళనకు సమావేశం

**నందికొట్కూరు,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వపు విద్యార్థుల సమ్మేళన నిర్వహించేందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, సి.పి.డి.సి. మెంబర్ హరిసర్వోత్తమరెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వపు విద్యార్థుల సమ్మేళనం అక్టోబర్ 21వ తేదీన సమ్మేళనం నిర్వహిస్తామని పూర్వపు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, ఉస్మాన్‌బేగ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బిజేపి అధ్వర్యంలో రక్తదాన శిబిరం..

**ఎమ్మిగనూరు , సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడి జన్మదిన వారోత ్సవాల సందర్భంగా బుధవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమాన్ని నియోజక వర్గ కన్వీనర్ కెఆర్.మురహరి రెడ్డి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, జిల్లా ఇంచార్జ్ అంకాల రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్ట రమేష్‌లు హాజరై రక్తం ఇచ్చిన దాతలకు జ్యూస్‌లు అందచేశారు. ఈకార్యక్రమంలో ఆలూరు కన్వీనర్ వెంకట రాము, జిల్లా నాయకులు వెంకట హరి, బిఎల్.నారాయణ, కిరణ్ కుమార్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు రాము, సుధా నాయుడు, చరణ్ ,జంటప్ప, ఓబులేష్, విజయ మోహన్‌లు, కార్యకర్తలు అధిక సంక్యలో పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 27, ప్రభాతవార్త :** బేడ బుడగ జంగాల సమస్యపై జెసి శర్మ కమీషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపిన సందర్భంగా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదేశాల మేరకు బేడ బుడజంగాల కులానికి చెందిన వారు బుధవారం జూపాడుబంగ్లాలోని సంతమార్కెట్ వద్ద వున్న వైఎస్ఆర్ విగ్రహం తోపాటుగా సిఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోసిక తిరుమ లేశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్, మండల ఉపాధ్యక్షులు తోకల క ృష్ణారెడ్డి,జెసిఎస్ మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, రాష్ట్ర బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి గౌరవాధ్యక్షులు యలమర్తి మధు, బేడ బుడగ జంగం నంద్యాల జిల్లా యూత్‌లీడర్, షోషల్ మీడియా కన్వీనర్ పరిగి సుంకన్న, మోతె రాముడు, ఇప్పె శేఖర్, లక్ష్మయ్య, మహేష్, సుధాకర్, అశోక్, లింగస్వామి, పరిగ లక్ష్మి, ఇప్పె వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వల్లంపాడు యంయల్ఏ రాక

రూ 60లక్షల పనులకు ప్రారంభోత్సవాలు

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** బనగానపల్లె యంయల్ఏ కాటసాని రామిరెడ్డి నేడు కోవెలకుంట్ల మండలంలోని వల్లంపాడు గ్రామానికి వస్తున్నట్లు గ్రామనాయకులు చెప్పారు. ఈసందర్భముగా గ్రామంలో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజి పైపులైను లాంటి రూ 60లక్షల విలువతో నిరి ్మంచిన పనులను అయన ప్రారంబించనున్నట్లు చెప్పారు. కావున మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు వైసిపి నాయకుల అదికారులు హాజరు కావాలని కోరారు. ఈ ప్రారంభోత్సవాలు సాయంత్రము 3గంటలకు నిర్వహించనున్నట్లు చెప్పారు.

## గుప్తనిధుల వేటగాళ్లు అరెస్టు



**ఆత్మకూరు సెప్టెంబర్27,ప్రభాతవార్త:** అడవిలో గుప్తనిధుల కోసం వెళ్లిన వేటగాళ్లను అరెస్టు చేయడం జరిగిందని బైర్లూటి ఎఫ్ఆర్ఓ రామకోటి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బైర్లూటి రేంజ్‌లోని పసురుట్ల బీటులోపల ఉన్న తిరుమలదేవిగుడి దగ్గరలో నిధులు ఉన్నాయని వెళ్లి గుంతలు త్రవుచుండగా అటవీశాఖ అధికారులు అక్కడికి వెళ్లి కొండవీటి సాంబశివరావు, షేక్ గాజుల యూసుఫ్, వెంకటశివుడు, గడివేముల వెంకటేశులు, కొడవత్ జయరామ్‌నాయక్ 5మందిని అదుపులోకి తీసుకొని మేజిస్ట్రేట్ ముందర హాజరుపర్చడం జరిగిందన్నారు. అనుమతులు లేకుండా అటవీలోకి వెళ్లితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఫారెస్టర్ పెద్దయ్య, ఎఫ్‌బిఓ కుమార్, ఎఫ్ఎస్ఓ మదుబాబు, మల్లేష్, స్ట్రయికింగ్ సిబ్బంది, బేస్‌క్యాంపు వాచ్చర్లు, రేంజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**చాగలమర్రి,సెప్టెంబర్27,ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన అమన్,షమీర్ అనే విద్యార్థులు అండర్-17 విభాగంలో,పండు అనే విద్యార్థి అండర్-14 విభాగంలో రా ష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కోటయ్య తెలిపారు.బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో హెచ్ఎం మాట్లాడుతూ ఈనెల 25న కర్నూలు బి కా ్యంప్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.వీరు త్వరలో గుంటూరు జిల్లా తెనాలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ సంచాలకులు దాదాపీర్,పీఈటీ భారతి,ఉపాధ్యాయులు శాస్త్రి,రవీంద్రారెడ్డి,శ్రీనివాసులు,రాజశేఖర్‌రెడ్డి,బాబు,మోహన్‌రాజు,దేవమణి తదితరులు ఉన్నారు.

## అవినీతి,అక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు

:- తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

**ఆదోని,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** వైసిపి అవినీతి,అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోనే జీర్ణించుకోలేక తెదేపా అధినేత,మాజీ సిఎం చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. సోమవారం పట్టణంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద 15వ రోజు నిరసన తెలిపి రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంఘీభావంగా బుధవారం ఆర్యవైశ్య సోదరులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్బంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ద్వారా లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించారని అదే వ్యవహారంలో తప్పుడు కేసు పెట్టి అ క్రమ అరెస్టు చేయడం దారుణమన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఇవే చివరి ఎన్నికలని ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్దంగా ఉన్నారన్నారని పేర్కొన్నారు. చంద్రబాబు కోసం ఎన్నిరోజులైనా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దీక్షలో ఆర్యవైశ్య సోదరులు సూర్య,మనోహర్‌రావు,నేరెళ్ల సీనయ్య,తోర్నాల అయ్యప్ప,ఇల్లూరు మనోహర్,ఎక్కల కిరణ్,మురారి,నితిన్,భూపాలం,నారాయణమూర్తి,జయం వెంకటేష్,టిజీ రాజేష్,వైష్ణవ కుమార్,నేరెళ్లలు కూర్చున్నారు. ఈ దీక్షకు గోవిందశెట్టి,విశ్వనాథ్,కొత్రవేణు,సాయి సురేష్,బుసెట్టి సరేశయ్య,పిసి శ్రీనివాసులు,సంఘం సభ్యులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామస్వామి,బసవరాజు,బుద్దారెడ్డి,తిమ్మప్ప,రంగన్న,విరుపాక్షి, బాలాజీ,వీరేష్,మల్లికార్జున,కెపి శ్రీనివాసులు,షాదుల్లా,మాభాష,లోకనాథ్‌రెడ్డి, సిద్దప్ప,దొడ్డనగేరి శివప్ప తదితరులు పాల్గొన్నారు.

**సైకో జగన్‌ను ఇంటికి పంపుదాం.. :-** తెదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టు చేసి జైలుకు పంపిన సైకో జగన్‌ను 2024ఎన్నికల్లో ఇంటికి పంపుదామని తెదేపా సీనియర్ నాయకులు మదిరె భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప,సాదీ రవూఫ్‌లు అన్నారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద 14వరోజు రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీంను స్కాంగా మార్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కేవలం చంద్రబాబుపై ఉన్న కక్ష్యతోనే బాబుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే చంద్రబాబుపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ఇందుకు భవిష్యత్తులో ఆ పార్టీ నాయకులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. 42ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతికి పాల్పడని



నాయకుడు చంద్రబాబు అన్నారు. ప్రజలకు న్యాయం చేయడం తప్పా అని ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి చేసిన అరాచక పాలనను ఏమనాలని అన్నీ గుర్తు పెట్టుకుంటామని జగన్‌రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాంబగల్ ఫకృద్దీన్,సోమశేఖర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రామచంద్ర,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున,శ్రీనివాసులు,మల్లేశ్వరప్ప,మద్దికెర రామకృష్ణ,మైనార్టీ ఎండి హుస్సేన్,బద్రిస్వామి,నారాయణపురం షాషావలి,కారు మంచి. రాముడు,మదిరె గోవిందు,నాగరాజు,తిమ్మప్ప,బడేసాబ్, మల్లేష్,ఈరప్ప, లచ్చన్న తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి

:-టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**చిలకలడోణ(మంత్రాలయం),సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గ ఎంఎల్ఏగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గురువారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భగా తిక్కారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే వరా ్షలు రావని చెప్పిన వైసిపి నాయకులు ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఉ ండగా వర్షాలు రావడం లేదని చిలకలడోణ గ్రామంలో కనీసం తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందలు పడుతున్నట్లు తెలిపారు.టిడిపి ప్రభుత్వంలో బూదూరు,సూగూరు తదితర గ్రామాలకు సమృద్ధిగా తాగు,సాగునీటిని అందించినట్లు పేర్కొన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమత్రిఅయితే మహిళలకు ఉచిత బసు ్స ప్రయాణం,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,సం.నికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించనున్నట్లు చెప్పారు.కావున తప్పకుండా ఎంఎల్ఏగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి,మల్లికార్జునరెడ్డి,మాజీ సర్పంచ్ హనుమంతు,విజయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు



**పత్తికొండ,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో ప్రజాస్వామ్యానికి చీకటిరోజులు ఏర్పడ్డాయని తెదేపా పత్తికొండ నియోజకవర్గ ఇంచార్ ్జ కెఈ శ్యాంబాబు అన్నారు. తెదేపా పత్తికొండ నియోజకవర్గ ఇంచార్ ్జ కెఈ శ్యాంబాబు ఆద్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేస్తున్న రిలేనిరాహార దీక్షలు బుధవారం 15వ రోజుకు చేరుకున్నాయి. ఒక నియంతపై పోరాటం కోసం మేముసైతం అంటూ రెడ్ల కమ్యూనిటీ నాయకులు రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద దీక్షలు చేపడుతున్న వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కక్ష్యసాధింపుతోనే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమ కేసులో ఇరికించి జైలుకు పంపడం జరిగిందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు దుర్మార్గమని ఎవరు ఎన్ని కేసులు పెట్టినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ల ముఖ్య నాయకులు,తెదేపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా పాండురంగాపురం సర్పంచ్‌కు రాష్ట్రస్థాయి పురస్కార్ అవార్డు

-ప్రపంచ పర్యాటక దినోత ్సవ సందర ్భంగా....



**నంద్యాల విద్య, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యాటకదినోత ్సవం సందర్భంగా రాష్ట్రంలోని పలువురికి పలు పథకాలు ప్రభుత్వం అందజేసింది. పర్యాటక రంగానికి రాష్ట ్టస్థాయిలో నంద్యాల జిల్లాకు 4 అవార్డులు లభించడం విశేషం. ఒకటి బెలుం గుహాల్లో ఉన్నటువంటి ప్రతే ్యకతను సంతరించుకోవడం, 2 పాండురంగాపురం గ్రామపంచాయితీకి బెస్టు సివిక్ మేనేజ్‌మెంటు అఫ్ టూరిస్టు అవార్డు, శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఉన్నటువంటి హరిత రెస్టారెంట్‌కు, అహోబిలం పుణ్యక్షేత్రానికి బెస్టు అవార్డుల ఎంపిక కావడం విశేషం. ఈసందర ్భంగా బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు ఏపీ టూరిజం శాఖ అధ్వర్యంలో అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామపంచాయితీకి వచ్చిన అవార్డును రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి అర్‌కే రోజా చేతుల మీదుగా సర్పంచ్ ఎర్రబోలు డోలావతికి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడితే సాధించనిది ఏదిలేదని పేర్కొన్నారు. ప్రజాసమస్యలే పరమావధిగా పనిచేయాలని అందుకు అందరి సహకారంతో గ్రామాభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి మంజులవాణి, ఇఓపిఆర్డీ మహీధర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అంకన్న, డి రాధ, గ్రామ పెద్దలు, ఉమా మహేశ్వర్‌రెడ్డి, అప్పిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో కూడ పాండురంగాపురం గ్రామ పంచాయితీకి రాష్ట్రస్థాయి అవార్డు వచ్చింది. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన ్న సమయంలో కూడ ఈగ్రామానికి రాష్ట ్టస్థాయిలో పర్యాటక దినోత ్సవం సందర ్భంగా అవార్డు రావడం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అధ్వర్యంలో ఎంపిక కావడం విశేషం

## వినియోగదారుల రక్షణ చట్టంపై విద్యార్థులకు అవగాహన



**కర్నూలు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** వినియోగదారుల రక్షణ చట్టం మీద విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 8,9 వ తరగతి చదువుతున్న విద్యార్థులతో వినియోగదారుల క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో విద్యా శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వినియోగదారుల క్లబ్ ఏర్పాటు కి సంబంధించిన వాల్ పోస్టర్ ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం మీద విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 8,9 వ తరగతి చదువుతున్న విద్యార్థులతో వినియోగదారుల క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్ ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే వినియోగదారుడు రక్షణ చట్టం 2019 ప్రకారం వినియోగదారుడికి ఎటువంటి హక్కులు ఉంటాయనే అవగాహన విద్యార్థులలో కల్పించడం, ముఖ్యంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణలో తమ పాత్ర గురించి విద్యార్థులకు పరిజ్ఞానం కలిగించడం, స్థానిక అంశాలైన పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా, భూసార పరిరక్షణ, రవాణా, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన వంటి విషయాల్లో సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులను సంప్రదించే విషయంలో విద్యార్థులను చైతన్యవంతులను చేయడం, పెట్రోల్ బంకుల నందు వినియోగదారుడికి ఉన్న హక్కులు, బాధ్యతలు గురించి తెలియచేయడం, షాపింగ్ కి వెళ్ళినప్పుడు చిన్న వస్తువు కొన్న, పెద్ద వస్తువు కొన్న తప్పనిసరిగా రసీదు ఎందుకు తీసుకోవాలి అనే ప్రాముఖ్యతను తెలియజేయడమే వినియోగదారుల క్లబ్ ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారికి ప్రతి ఒక్క అంశం మీద వారికి ఉన్న హక్కులు తెలుసుకుంటారన్నారు.కార్యక్రమంలో డీఈవో రంగారెడ్డి, సివిల్ సప్లైస్ డి ఎం షర్మిల, డీఎస్ఓ ఆచార్యులు, డిప్యూటీ డీఈవో హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని అపలేరు...

- చంద్రబాబు అక్రమ అరెస్టుతో అతాలకుతలం...

- 15వరోజు రిలేనిరాహారదీక్ష

**నంద్యాల విద్య, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై నంద్యాల జిల్లాలో రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ల అధ్వర్యంలో తాలూక పోలీస్‌స్టేషన్ ఎదురుగా 15వ రోజు రిలేనిరాహారదీక్షలు ప్రారంభించారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి జిల్లెల శ్రీరాములు అద్వర ్యంలో రజక సంఘం నాయకులు సామాజిక వర్గ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అధారులు లేకపోయిన అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. అరెస్టు చేసిన తరువాత అధారాల కోసం అధికారులు వెతకడం వారి అవినీతికి పరాకాష్ట అన్నారు . ఈనాలుగు సంవత ్సరాల కాలంలో ప్రజలపై అధికపన్నుల భారం విద్యుత్‌చార్జీలు, గ్యాస్‌బండ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచి వారిని అర్థికంగా అతలాకుతలం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గరకు వచ్చాయన్నారు. బాబుతో నేను చం ద్రబాబు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం ఈరిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. గత 16 రోజులుగా దీక్షలు చేస్తున్న చంద్రబాబును జైలు నుంచి విడుదలకు సైకు ప్రభుత్వంకు కనికరం రాకపోవడం విశేషం అన్నారు. చంద్రబాబు



అరెస్టుపై రా ష్ట్రంలోనే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ప్రపంచ దేశాలు సైతం చంద్రబాబు అరెస్టు పట్ల నిరసన దోణులు వినిపిస్తున్నాయన్నారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వచ్చిన అనంతరం తిరిగి ప్రజల్లో వస్తాడన్నారు. యువగళం నాయకుడు నారా లోకేష్ పాదయాత్రను చూసి వైసీపీ నాయకులు బేంబేలు ఎత్తిపోయారని అరెస్టు చేస్తామనే బెదిరింపులకు భయపడే ప్రసక్తిలేదని పేర్కొన్నారు. అనంతరం టిడిపి నాయకులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. కార్యక్రమంలో రాము, తిమ్మయ్య, రోశన్న, వెంకటకృష్ణ, కుమారు, రమణ, శ్రీదేవి, రజక సామాజికవర్గ సభ్యులతో పాటు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, టిడిపి క్లస్టర్ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు న్యాయం చేసే వరకు న్యాయ పోరాటం కొనసాగిస్తాం

- మాజీ ఎంఎల్ఏ బుడ్డా



**ఆత్మకూరు సెప్టెంబర్27,ప్రభాతవార్త:** సుదీర్ఘ రాజకీయ అనుభవం, అవినీతి మచ్చలేని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టడంతో ప్రజలు స్వచ్ఛందంగా బయటకి వచ్చి మద్దతు తెలుపుతున్నారని టిడిపి శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. బుదవారం పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ముందర చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తు చేపట్టిన 15వ రోజు రిలేనిరహారదీక్షలలో లాయర్లు, టిడిపి శ్రేణులు చేపట్టారు. వీరికి శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు వక్కల గడ్డ మల్లికార్జునలు సంఘీబావం తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వస్తున్న ఆదరణను చూసి ఓటమి భయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గెలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, లాయర్లు గోవిందరెడ్డి, గిరిరాజు, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, నాగూర్‌ఖాన్, రాంమూర్తి, రమేష్‌గౌడ్, సతీష్, పస్పిల్ మున్నా, తదితరులు పాల్గోన్నారు.

## అక్రమ మద్యం అమ్మకాలపై కొరడా ఝులిపిస్తున్న పోలీసులు

182 తెలంగాణా మద్యం బాటిల్ స్వాధీనం



**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 27, ప్రభాతవార్త :** అక్రమ మద్యం అమ్మకాలపై ఎస్ఐ మారుతీశ శంకర్ ఆధ్వర్యంలో పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. మండలంలోని తూడిచెర్ల గ్రామంలో అక్రమ మద్యం కల్గిన ఆరుగురిని బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రాబడి సమాచారం మేరకు మంగళవారం రాత్రి అక్రమ మద్యం విక్రయదారులైన సుమన్ గౌడ్, సుహాసిని, నాగరాజుగౌడు, వెంకటరమణ గౌడు, ఖాజన్న గౌడు, మురహరి ప్రసాద్‌ల ఇండ్లలో తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో వారివారి ఇండ్లలో అక్రమంగా దాచివుంచిన తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలకు చెందిన వివిధ రకాల182 మద్యం క్వాటర్ సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం విక్రయదారులు ఆరుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మిన, రవాణా చేసినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే సెల్ నెంబర్ 9121101190 సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారమిచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. బహిరంగంగా మద్యం సేవిస్తున్న రామసముంద్రం గ్రామానికి చెందిన 11 మంది అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ,శే, కోట్ల విజయబాస్కర్‌రెడ్డి 22వ వర్ధంతి



**గోనెగండ్ల సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ,శే, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 22వ వర్ధంతి వేడుకలు గోనెగండ్లలో ఘనంగా నిర్వహించారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు కోట్ల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన టీడీపీ, జనసేన నాయకులు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు టీ. ప్రభాకర్‌నాయుడు,మాజీ సర్పంచ్ రంగముని,జనసేన పార్టీ మీడియా ఇన్‌చార్జి గానిగ భాషా మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి తెచ్చిన ఘనత కోట్ల విజయభాస ్కర్‌రెడ్డి కే దక్కిందని అన్నారు.రూపాయి కిలో బియ్యం, తుంగభ ద్ర కాలువ నీళ్లు,ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు చేశారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాలిక్,సుభాన్,అక్బర్,టీడీపీ నాయకులు గంజహళ్ళి సుధాకర్,వెంకటేష్,దరగల మాబు, కౌలుట్లయ్యనాయుడు, చెన్నల రాయుడు,యూనస్, బాబునాయుడు,నాయక్ వలి,రాము, మాజీ వైస్ ఎంపీపీ కురువ బుడ్డప్ప, బాల బ్రహ్మయ్య ఆచారి,మాజీ సర్పంచ్ గంజిహళ్ళి పెద్దయ్య పాల్గొన్నారు.

## టీడీపీ యాదవ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

- దీక్షలో పాల్గొన్న వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ,బాజీ చౌదరి సంఘీభావం



**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్27,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన టీడీపీ యాదవ సంఘం ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు.ఈ దీక్షల్లో పాల్గొన్న యాదవ సంఘం సభ్యులకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరిలు వారికి పూలమాలలువేసి మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే ్య బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు స్కిల్‌డెవలప్‌మెంట్‌లో అవినీతి చేశారని ఎలాంటి ఆధారాలు లేకపోయినా అక్రమంగా అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు.అలాగే ఈ అక్రమ అరెస్ట్‌కు సంబంధించి నారా చంద్రబాబు నాయుడును కస్టడీకి తీసుకున్న వారిని మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే మాకు చూపించాలని ఆయన కోరినప్పటికి వారు ఎటువంటి సమాధానం ఇవ్వకుండా మీరు మాత్రమే జవాబు చెప్పాలనడం చాలా దారుణమన్నారు.కేవలం ఈ ప్రభుత్వం చంద్రబాబు నాయుడి పై వ్యక్తిగత కక్షతోనే ఈ అరెస్ట్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.అలాగే ఇన్నర్ రింగ్‌రోడ్డులో కూడా అవినీతి జరిగిందని ఏ14గా నారా లోకేశ్‌ను చేర్చారన్నారు.రింగ్‌రోడ్డుకు సంబంధించి ఎటువంటి పనులు జరగలేదని కేవలం కుట్రపూరితంగా ఇలాంటి తప్పుడు కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు.అదే విధంగా ఈ వైసీపీ నాయకులు రాజా ్యంగంలోని ఒక వ్యవస్థ అయిన పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని అధికార మదంతో ఇలాంటి దారుణాలకు ఒడిగట్టడం జరుగుతుందన్నారు.అలాగే చంద్రబాబు నాయుడిని కస్టడీలో ఉంచడం జరిగిందని అదే విధంగా నారా లోకేశ్‌ను అరెస్ట్ చేయాలని వారు కుట్రపన్నడం జరుగుతుందన్నారు.ఎందుకంటే ఈ వైసీపీ ప్రభుత్వ పాలన పై ప్రజలు పూర్తి ్త స్థాయిలో ఇబ్బందులకు గురికావడం జరిగిందని ఇప్పటికే ప్రజల్లో చాలా వరకు వ్యతిరేకత వచ్చిందని వారు గ్రహించడం జరిగిందన్నారు.అలాగే చంద్రబాబు నాయుడును,లోకేశ్‌ను అరెస్ట్ చేయకపోతే చంద్రబాబు నాయుడు సభలు,లోకేశ్ యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఈ వైసీపీ పెద్దలకు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు.కావునా ఈ ప్రభుత్వ పతనం మొదలైందని ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసమే ఇలాంటి చర్యలకు పాల్పడడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. మచ్చలేని మనిషిగా జైలు గోడలను బద్దలు కొట్టుకుని బయటకు వస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అలాగే రానున్న ఎన్నికల్లో టీడీపీ అఖండ మెజార్టీతో గెలిచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘం సభ్యులకు రాయలసీమ సలాం,లాయర్ నాగేంద్రారెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు,టిప్‌టాప్ కలాం,యనకండ్ల ఖాదర్,మిట్టపల్లె సుబ్బారెడ్డి తదితర టీడీపీ నాయకుల నిమ్మరసం ఇచ్చి వారి దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పరిష్కార వేదికలో ఇంటి స్థలాలు కావాలంటూ పెద్దఎత్తున వినతులు

- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, సెప్టెంబర్27,ప్రభాతవార్త:** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ పొదుపు భవనంలో మండల అభివృద్ధి అధికారి శివరామయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,డి స్ట్రిక్ రెవెన్యూ ఆఫీసర్ పుల్లయ్య,డోన్ సబ్‌డివిజన్ ఆఫీసర్ వెంకటరెడ్డిలతోపాటు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.ప్రజా సమస ్యల పరిష్కార వేదికలో పెద్దఎత్తున మహిళలు పాల్గొని తమకు ఇంటి స్థలాలు కావాలంటూ వినతిపత్రాలను జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డికి,జిల్లా అధికార యంత్రాంగానికి అందజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి హాజరుకాకపోవడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తన అనుచరులతో న్యాయస్థానానికి వెళ్లి బనగానపల్లె పట్టణ ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా అడ్డుపడడం జరిగిందని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 31లక్షల మంది కుటుంబాలకు ఇంటిస్థలాలతోపాటు ఇంటి నిర్మాణాలు జరుగుతుంటే బనగానపల్లె పట్టణ ప్రజలకు సొంత ఇంటిస్థలాలు,ఇళ్లులేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తాను 3వేల మందికి ఇంటిస్థలాలు ఇవ్వడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో ముందుకు వెళితే మాజీ ఎమ్మెల్యే ్య బీసీ జనార్ధన్‌రెడ్డి తన అనుచరులతో న్యాయస్థానానికి వెళ్లి పట్టణ ప్రజలకు ఇంటి స్థలాలు,ఇళ్లు రాకుండా చేసిన ఘనత బీసీ జనార్ధన్‌రెడ్డిదేనన్నారు.దీన్ని బనగానపల్లె పట్టణ ప్రజలందరు గమనించాలన్నారు.ఏది ఏమైనా కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయయ సహకారాలతో బనగానపల్లె పట్టణ ప్రజల సొంతింటి కలను సాకారం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పరిశీలన

**గడివేముల, సెప్టెంబర్27, ప్రభాతవార్త ;** గడివేములలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను బుధవారంనాడు కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి గ్రంథాలయ నూతన భవనం దగ్గరికి వెళ్లి అక్కడి పనులను పరిశీలించి నూతన గ్రంఆలయ భవనం పనులు ఎందుకు నిలిచిపోయాయో ఇంజనీర్ జోసఫ్‌తో మాట్లాడి త్వరగా గ్రంథాలయ భవన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంజనీర్ త్వరగా పనులు ప్రారంభిస్తామని గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఉన్నారు.

## కిమ్స్ అసుపత్రి అధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత మెడికల్ క్యాంపు

**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని డిపిఆర్ఓ కార్యాలయ అవరణలో ప్రపంచ హృదయ దినోత్సవం సందర ్భంగా కర్నూలు కిమ్స్ హాస్పటల్ అధ్వర్యంలో ఈనెల 29న జర్నలిస్టులకు ఉచిత మెడికల్‌క్యాంపు నిర్వహించనున్నట్లు సమాచార శాఖ డిప్యూటి డైరెక్టరు కె జయమ్మ తెలిపారు. మెడికల్ క్యాంపులో బిపి, షుగర్, ఈసిజి, 2డి ఈసిహెచ్ఓ పరీక్షలను ఉచితంగా చేయడంతో పాటు కిమ్ ్స హాస్పటల్ వైద్యులు కార్డియాలజిస్టు కన్సల్‌టేషన్ ఉచితంగా అందిస్తారని ఈసందర ్భంగా తెలియజేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ ్యులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు.

## 15వ రోజుకు చేరుకున్న రీలే నిరాహర దీక్ష



**ఎమ్మిగనూరు , సెప్టెబంర్ 27 ప్రభాతవార్త:** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి అధ ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు బుధవారం రోజుకు 15వ రోజుకు చేరాయి. ఈ సంధర్బంగా నియోజక వర్గంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమప్ప సర్కిల్ నందు రిలే నిరహర దీక్షలు కొనసాగించడం జరిగింది. అనంతరం ఎమ్మిగనూరు పట్టణంలోని 1,2వ వార్డుల నందు బాబుతోనే నేను అనే కార్యక్రమం నిర్వహిస్తూ ఆయా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు తీరును ప్రతి ఒక్కరికి తెలియచేయడంత పాటు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమాలను డోన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ధర్మవరం సుబ్బారెడ్డితో పాటు కలసి నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.